క్లుప్తంగా

ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలకు ఎంపికలు రేపు

రావికమతం: ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీ లకు ఈ నెల 9న ఎంపికలు నిర్వహించనున్న ట్లు ఎంపీడీవో వెంకన్నబాబు మంగళవారం తెలిపారు. ఈ పోటీల్లో అన్ని సచివాలయాల పరిధిలోని వలంటీర్లు పాల్గొనవచ్చన్నారు. కొత్తకోట హైస్కూల్‌లో బ్యాడ్మింటన్‌కు, దొండ పూడి హైస్కూల్‌లో ఖోఖో, మేడివాడ హైస్కూల్‌లో వాలీబాల్, రావికమతం హైస్కూల్‌లో కబడ్డీ, క్రికెట్ పోటీలకు ఎంపికలు ఉంటాయన్నారు.

ప్రసవాల సంఖ్య పెంపునకు కృషి


మాట్లాడుతున్న వైద్యాధికారి సీతారామలక్ష్మి

మాకవరపాలెం: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు వైద్య సిబ్బంది కృషి చేయాలని వైద్యాధికారి సీతారామలక్ష్మి సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చిన వెంటనే వారి వివరాలను నమోదు చేయాలన్నారు. వారికి నిత్యం అందుబాటులో ఉంటూ గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలన్నారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన


సదస్సులో మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మి

మాకవరపాలెం: క్యాన్సర్ డే సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవోలు లక్ష్మి, మూర్తి మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతపై శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం వైద్య సిబ్బంది క్యాన్సర్ వ్యాధి లక్షణాలను వివరించారు. క్యాన్సర్ వ్యాధికి కారణమయ్యే వాటికి దూరంగా ఉండాలని, ఇదే విషయాలను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. హెచ్‌ఎం అచ్యుతరామయ్య, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కాపు సంక్షేమ సేన కమిటీ సహాయ కార్యదర్శిగా సురేష్


జిల్లా అధ్యక్షుడు నుంచి నియామక పత్రాన్ని అందుకుంటున్న అల్లాడ సురేష్

నర్సీపట్నం: జిల్లా కాపు సంక్షేమ సేన కమిటీ జిల్లా సహాయ కార్యదర్శిగా అల్లాడ సురేష్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు నగిశెట్టి గంగబాబు తెలిపారు. నియామక పత్రాలన్ని సురేష్‌కు అందజేశారు. కాపుల సంక్షేమానికి కృషి చేస్తానని సురేష్ పేర్కొన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ కాపు సంక్షేమ సేన కమిటీని మరింత బలోపేతం చేస్తానన్నారు.

నేడు విద్యా సంస్థల బంద్‌కు పిలుపు


పాఠశాల యాజమాన్యాలకు వినతిపత్రం అందిస్తున్న సీపీఎం నాయకులు

కె.కోటపాడు: 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు చర్యలు తీసుకుంటుందని సీపీఎం జిల్లా నాయకుడు గండి నాయినిబాబు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్, భారత ప్రజాతంత్ర యువజన సామాఖ్య పిలుపు మేరకు బుధవారం విద్యా సంస్థల బంద్‌కు సహకరించాలని ప్రైవేట్ పాఠశాలల యాజ మాన్యాలను కోరారు. ప్రిన్సిపాళ్లను మంగళవారం కలిసి వినతిపత్రాలను అందించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపడంతో పాటు పరిరక్షించాలని, ప్రతీ మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలల ఏర్పాటు, అన్నీ ప్రాంతాలకు బడి బస్సులను పంపాలని కోరారు. పార్టీ మండల నాయకుడు యర్రా దేముడు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

ఆ దిశగా పనిచేయాలని కార్యకర్తలకు విప్ కరణం ధర్మశ్రీ సూచన


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: కార్యకర్తలు సమష్టిగా పనిచేసి గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. గౌరీపట్నం, చోడవరంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో ఇష్టాగోష్టి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో పలువురు కార్యకర్తల మధ్య ఉన్న అంతర్గత విభేదాలు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిష్కరించి, వారి మధ్య సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందని సూచించారు. వర్గ విభేదాలకు తావులేకుండా అందరూ కలిసి మెలసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలిస్తే, వాటికి నిధులు మంజూరు చేసి సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. బూత్ స్థాయి కమిటీల ఏర్పాటులో గ్రామస్థాయి ప్రధాన నాయకులు చొరవ తీసుకొని, పార్టీకి అంకితభావంతో పనిచేసే వ్యక్తులను కమిటీలో నియమించాలని ధర్మశ్రీ సూచించారు. సమావేశంలో చోడవరం సర్పంచ్, ఉప సర్పంచ్ బండి నూకాలమ్మశ్రీను, పుల్లేటి వెంకట్రావు, గౌరీపట్నం సర్పంచ్ కోన చంద్రరావు, ఎంపీటీసీ మంగ జగన్నాథరావు, పార్టీ సీనియర్ నాయకుడు ఉగ్గిన వెంకట్రావు, మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావు పాల్గొన్నారు.

డెంగ్యూ విస్తరించకుండా చర్యలు

జోనల్ వైద్యాధికారి శాంతిప్రభ


లక్కవరంలో పర్యటిస్తున్న జెడ్‌ఎంవో శాంతిప్రభ

చోడవరం రూరల్: డెంగ్యూ వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా జోనల్ మెడికల్ ఆఫీసర్ ఎం.శాంతిప్రభ గవరవరం పీహెచ్‌సీ వైద్య సిబ్బందికి సూచించారు. లక్కవరంలో ఒకరికి డెంగ్యూ సోకడంతో ఆ రోగి ఇంటి పరిసరాలు, గ్రామంలోను చేపట్టిన ఆరోగ్య పరిరక్షణా చర్యలను మంగళవారం ఆమె స్వయంగా పరిశీలించారు. వీధులు, మురుగు కాలువల పరిశుభ్రతను వైఎస్సార్‌సీపీ నాయకుడు శీరంరెడ్డి వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు. రోగి కుటుంబ సభ్యులకు వ్యాధి సోకకుండా తగు చర్యలు తీసుకున్న విషయమై వైద్యాధికారులు డి.దమయంతీదేవి, ప్రదీప్‌లను అడిగి, పలు సూచనలు చేశారు. గ్రామంలోని పలు చోట్ల దోమలు చేరడానికి అవకాశాలను, వాటి లార్వాలను విచ్ఛిన్నం చేసే ప్రక్రియ, ఫీవర్ సర్వైలెన్స్ చేపట్టారా? లేదా? అన్న విషయాలను గ్రామస్తులను ఆరా తీశారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది చేపట్టిన ముందస్తు చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, డ్రైడే-ఫ్రైడే, వెక్టార్ కంట్రోల్ హైజెన్ కార్యక్రమాల గురించి వివరించారు. ఏడీ ప్రసాదరావు, ఎంపీహెచ్‌ఈవో తిరుపతిరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ ఎస్.వి.రమణ, హెల్త్ సూపర్‌వైజర్ రామ్మూష్ణ, ఏఎన్‌ఎం పద్మావతి, సీహెచ్‌ఓ ఝాన్సీ, శ్రీనివాస్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మైనర్లు బైక్ నడపడం చట్టరీత్యా నేరం

సీఐ మహమ్మద్


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ మహమ్మద్

రావికమతం: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ క్రైమ్ గురించి తెలుసుకోవాలని కొత్తకోట సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ అన్నారు. మంగళవారం కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నిబంధనలపై ఆయన అవగాహన కల్పించారు. కొంత మంది విద్యార్థులు బైక్‌లతో వీధుల్లోనూ రోడ్లుపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారని, ఇది చట్టరీత్యా చాలా నేరమన్నారు. లైసెన్స్ పొందాక మాత్రమే బైక్‌పై పబ్లిక్ రోడ్డుపైకి రావాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. సైబర్ క్రైమ్ ఇటీవల కాలంలో ఎక్కువైందన్నారు. దీని నుంచి రక్షణ పొందేందుకు 1930 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. విద్యార్థులు సోదరభావంతో మెలగాలన్నారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. కొత్తకోట ఎస్‌ఐ లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ ఎ.వి.ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు.

‘ఏపీకి జగనే ఎందుకు కావాలి’ రేపు


మాట్లాడుతున్న ఎంపీపీ సత్యనారాయణ

మాకవరపాలెం: మండలంలోని శెట్టిపాలెం నుంచి ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఈ నెల 9న ప్రారంభిస్తామని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ తెలిపారు. శెట్టిపాలెంలో మంగళవారం ఆయన ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. మొదటగా ఆయా గ్రామాల్లో అభివృద్ధిని ప్రజలకు వివరించి, రాత్రికి అక్కడే బస చేస్తామన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గోవిందరావు, సచివాలయ మండల కన్వీనర్ రమణ, యూత్ అధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

దేవరాపల్లి: వాకపల్లిలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే, జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని గురువారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు మంగళవారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు హాజరవుతారన్నారు. అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, వలంటీర్లు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

ప్రజా రక్షణభేరి పోస్టర్ల విడుదల


శంకరంలో వాల్ పోస్టర్లు ప్రదర్శిస్తున్న నాయకులు

మాడుగుల రూరల్: అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈ నెల 15న విజయవాడలో సీపీఎం ఆధ్వర్యంలో జరిగే ప్రజా రక్షణభేరి విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె. భవాని, పార్టీ మండల కార్యదర్శి ఇ. నర్సింహమూర్తి కోరారు. మంగళవారం శంకరం పంచాయతీలో ప్రజా రక్షణభేరి వాల్ పోస్టర్ విడుదల చేసి ప్రచారం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. స్టీలుప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, విశాఖ రైల్వే జోన్ వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గెమ్మిల ఈశ్వరరావు, ఆగిరి లక్ష్మీనారాయణ, శివకుమార్, లోత ఈశ్వరరావు, ముర్ల సోములు, ఆగిరి పైడితల్లమ్మ, మహేశ్వరి పాల్గొన్నారు.

సీఎం ఫ్లెక్సీకి రైతుల క్షీరాభిషేకం


తామరంలో సీఎం ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు

మాకవరపాలెం: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ లక్ష్మి అన్నారు. రైతు భరోసా నగదు జమ చేసిన సందర్భంగా తామరం గ్రామ సచివాలయంలో మంగళవారం రైతులతో కలసి జగన్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మన్ననలు అందుకుంటున్నారన్నారు. అన్నివర్గాలను ఆదుకోవడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి గోవింద, తూర్పు కాపు సంఘ మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు, యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, సచివాలయ కన్వీనర్ రమణ, పీఏసీఎస్ డైరెక్టర్ అయ్యన్న, సర్పంచ్ చెల్లా రత్నం, దొరబాబు, శేఖర్ పాల్గొన్నారు.

మహిళలకు రక్షణగా దిశ యాప్


అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రామారావు

నాతవరం: దిశ యాప్ వల్ల ఉపయోగాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని ఎస్‌ఐ రామారావు తెలిపారు. ఆయన మంగళవారం తాండవ, నాతవరం జంక్షన్లలో దిశ యాప్‌పై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. సెల్ ఫోన్ ఉన్న వారితో దిశ యాప్ ఇన్‌స్టాల్ చేయించి దాని ఉపయోగాలపై క్లుప్తంగా వివరించారు. ఆపద సమయంలో దిశ యాప్ ద్వారా తమకు సమాచారం ఇస్తే క్షణాల్లో అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు.

సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు


సుబ్రహ్మణ్య స్వామికి పూజలు చేస్తున్న భక్తులు

మాడుగుల రూరల్: కె.జె.పురం జంక్షన్‌లో సుబ్రహ్మణ్యస్వామికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలోని ఉపాలయంలో ఉదయం నుంచి స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించారు.

ఎమ్మెల్యే నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- నర్సీపట్నం భవన యజమానులు


ఎమ్మెల్యే గణేష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

నర్సీపట్నం: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పెదబొడ్డేపల్లి వరకు 30 అడుగులకు రోడ్డు విస్తరించేందుకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తీసుకున్న నిర్ణయం పట్ల భవన యజమానులు హర్షం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగా భవన యజమానులు మంగళవారం ఆయన్ను కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు విస్తరణకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వారం రోజుల్లో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

డిజిటల్ బోధనపై విద్యార్థుల ఆసక్తి


డిజిటల్ విధానంలో బోధిస్తున్న ఉపాధ్యాయుడు నాయుడుబాబు

రోలుగుంట: కంచుగుమల ఎంపీపీ పాఠశాలలో నాల్గో తరగతి విద్యార్థులకు హెచ్‌ఎం కిల్లాడ నాయుడుబాబు మంగళవారం మేజిక్ ఫిష్ పాఠాన్ని డిజిటల్ రూపంలో బోధించారు. విద్యార్థులు నేరుకున్న విషయాలను ప్రశ్నలు సమాధానాలు రాబట్టారు. మండలంలో డిజిటల్ బోధన అమలు తీరును ఎంఈవో-2 జగ్గారావు పర్యవేక్షించారు.

జాతీయ స్థాయి పోటీలకు వేములపూడి విద్యార్థి


విద్యార్థితో హెచ్‌ఎం రామకృష్ణ, ఉపాధ్యాయులు

నర్సీపట్నం: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు నర్సీపట్నం మండలం వేములపూడి పీబీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బొబ్బిలి లక్ష్మణస్వామి ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఒంగోలులో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సాఫ్ట్‌బాల్ అండర్-17 విభాగంలో లక్ష్మణస్వామి పాల్గొన్నాడు. ఇందులో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థితోపాటు పీఈటీ రవిని హెచ్‌ఎం ఆర్.రామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

కొత్తకోటలో భారీ అంబలం పూజ


అంబలం పూజకు భారీగా హాజరైన స్వాములు

రావికమతం: కొత్తకోట శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి అయ్యప్పస్వామి భారీ అంబలం పూజ జరిగింది. గ్రామానికి చెందిన ద్వారపూడి సతీష్ కుటుంబం రెండేళ్లుగా ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయం వద్ద ఏర్పాటు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ ఏడాది భారీ అంబలం పూజ ఏర్పాటు చేసింది. గ్రామం నుంచేగాక పలు గ్రామాల నుంచి మాలధారణ స్వాములు పాల్గొని భజనగీతాలు ఆలపించారు. వీరందరికీ వడి(అల్పాహారం) ఏర్పాటు చేశారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలపై ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం


డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడును సత్కరిస్తున్న జర్నలిస్టులు

మాడుగుల: వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడంపై ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పట్టణంలో జర్నలిస్టులు డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడును మంగళవారం దుశ్శాలువా కప్పి సత్కరించారు. జర్నలిస్టులను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి సుముఖత చూపించిన సీఎం జగన్‌కు జర్నలిస్టుల కుటుంబాలన్నీ రుణపడి ఉంటాయని, థ్యాంక్యూ సీఎం సార్ అంటూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మంత్రి ముత్యాల నాయుడు మాట్లాడారు. రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జర్నలిస్టులను కూడా సొంతింటి కల నెరవేర్చాలని ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. మాడుగుల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

రూ.8 లక్షల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గణేష్


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపాలిటీలోని 28వ వార్డుకు చెందిన కొమ్మోజు వీరబాబు, లక్ష్మి కుమారుడు రేవంత్ రేవుపోలవరం బీచ్ స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ఆ కుటుంబ పరిస్థితి దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.3 లక్షలు మంజూరు చేయించారు. ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు. పెదబొడ్డేపల్లికి చెందిన ద్వారపూడి చంద్రమౌళి అనే యువకుడు విద్యుదాఘాతానికి గురవడంతో రెండు చేతులు, కాళ్లు తొలగించారు. ఆ యువకుడికి ఎమ్మెల్యే అండగా నిలిచి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.5 లక్షలు మంజూరు చేయించారు. బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, బేతిరెడ్డి విజయ, పార్టీ అధ్యక్షుడు ఏకా శివ, పెట్ల ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ మళ్ల గణేష్, జాన్సన్, లలిత, యూత్ నాయకులు ధనిమిరెడ్డి ప్రసాద్, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే రక్తశాతం పెరుగుదల


ఏఎన్‌ఎంలు, ఆశ, ఎంఎల్‌హెచ్‌పీలకు శిక్షణ ఇస్తున్న అనిల్ కుమార్

మాడుగుల రూరల్: ప్రతి ఒక్కరిలో రక్తశాతం పెరిగేందుకు అవసరమైన ప్రోటీన్లతో కూడిన ఆహారం, పండ్లు, కూరగాయలు, మాంసకృత్తులు తీసుకోవాలని హైదరాబాదుకు చెందిన హీమో సంస్థ ప్రతినిధి అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం కె.జె.పురం పీహెచ్‌సీలో కింతలి, కె.జె.పురం పీహెచ్‌సీల పరిధి ఏఎన్‌ఎంలు, ఆశ, ఎంఎల్‌హెచ్‌పీలకు హిమోగ్లోబిన్ పెరుగుదల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులల్లో 13 గ్రాములు, మహిళల్లో 12 గ్రాముల హెచ్‌బీ(రక్తశాతం) ఉండాలన్నారు. తగినంత విధంగా బెల్లం, చోడిపిండి, చెక్కీలు వంటివి ఆహారంలో తీసుకోవడం వల్ల రక్తశాతం పెరుగుతుందన్నారు. స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి కె. లీలాప్రసాద్ మాట్లాడుతూ రక్తశాతం పెంపుదల గురించి ఆశ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలన్నారు. సీహెచ్‌వో సీహెచ్ పుష్పమ్మ, హెచ్‌వి పుష్పకాంతం, ఆరోగ్య సహాయకులు, ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

శెరీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు తీరనున్న కష్టాలు

రూ.50 లక్షలతో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం


డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న శివాజీరాజు, తదితరులు

కె.కోటపాడు: చౌడువాడలో శెరీరోడ్డు నిర్మాణ పనులతోపాటు డ్రైనేజీ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గ్రామంలో గవరపేట సంతోషిమాత ఆలయం నుంచి శెరీరోడ్డుకు వెళ్లే 700 మీటర్ల పొడవు మేర మార్గంలో ఈ పనులు చేస్తున్నారు. గతంలో ఇక్కడ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పర్యటించి ఈ రోడ్డు పరిస్థితిని తెలుసుకున్నారు. గ్రామస్తులు సహకరిస్తే నాలుగడుగుల నుంచి 15 అడుగులకు రోడ్డు విస్తరిస్తామని చెప్పారు. దానికి అంగీకరించడంతో రూ.50 లక్షలు మంజూరు చేయించారు. ఈ నిధులతో చేస్తున్న పనులు మరో పది రోజుల్లో పూర్తి కానున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు తెలిపారు. పొలాల నుంచి పంట ఉత్పత్తులను ఇళ్లకు తరలించే సమయంలో అనువుగా లేని మార్గంలో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం రోడ్డు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేస్తుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ సీఎంకు శివాజీరాజు, గవరపేట వాసులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పనులను మండల ఇంజినీర్ బాలాజీ అప్పారావు పర్యవేక్షిస్తున్నారు.

ఎముకలు, కీళ్ల నొప్పులపై అవగాహన


ఉపాధ్యాయులకు అవగాహన కల్పిస్తున్న ఫిజియోథెరపిస్టు రమేష్

మాడుగుల రూరల్: ఎముకలు, కీళ్ల నొప్పుల పట్ల ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిజాం ఆస్పత్రి ఫిజియోథెరపిస్టు కె. రమేష్ సూచించారు. చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయన ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఎముకలు, కీళ్ల వంటి నొప్పులకు నాటు వైద్యం చేయించడం వల్ల అనర్థాలు చోటు చేసుకుంటాయన్నారు. 40 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ కీళ్ల సమస్యలు వస్తాయన్నారు. తగు ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటే వీటి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. చీడికాడ ఎంఈవో బోంజుబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఆర్పీలు పాల్గొన్నారు.

సారా తయారీ, విక్రయాలు చట్టరీత్యా నేరం

- అవగాహన ర్యాలీలో ఎస్‌ఈబీ సీఐ రాజారావు
- 200 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం


కె.ధర్మవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

నాతవరం: సారా తయారు చేసినా, విక్రయించినా చట్టరీత్యా నేరమని ఎస్‌ఈబీ సీఐ కె.రాజారావు హెచ్చరించారు. మంగళవారం కొండ ధర్మవరం, తాండవ, పొట్టినాగన్నదొరపాలెం, కె.వి.శరభవరం గ్రామాల్లో సారా నియంత్రణపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ముందుగా ఆయా ప్రాంతాల్లో సారా బట్టీలపై దాడులు చేశారు. 200 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం చేశారు. అనంతరం ర్యాలీలో సీఐ మాట్లాడుతూ సారా తయారుతో పాటు విక్రయించి పట్టుబడితే వారికి సంక్షేమ పథకాలు నిలుపుదల చేస్తామన్నారు. తాండవ నదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు చేస్తుండగా పట్టుబడితే వాహన డ్రైవర్‌తోపాటు యాజమానిపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్‌ఈబీసీ అధికారులు, వలంటీర్లు పాల్గొన్నారు.